

సూర్య దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం 12 అక్టోబర్ 2025 4 పేజీలు










# ఎన్నికల వాయిదా...

# బీసీ రిజర్వేషన్ల భవిష్యత్తు ఏంటీ?



## - హైకోర్టు స్టే.. రాజకీయ సమీకరణాలపై ప్రభావం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడంతో రాజకీయ వర్గాల్లోనే కాక ప్రజల్లోనూ తీవ్ర నిరాశ, నిస్పృహలు నెలకొన్నాయి. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఈ ఎన్నికలు చివరి నిమిషంలో హైకోర్టు జోక్యంతో ఆగిపోవడం రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని కుదిపేసింది. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న ప్రభుత్వ పట్టుదల ఇప్పుడు చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించింది. దీనితో నామినేషన్ల ప్రక్రియ మధ్యలోనే ఆగిపోయింది. ఈ పరిణామం ఎన్నికల షెడ్యూల్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపింది. ఇప్పుడు రెండు ప్రశ్నలు ముందుకు వచ్చాయి.ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తుందా? లేక పాత రిజర్వేషన్ పద్ధతినే అనుసరించి కొత్త నోటిఫికేషన్లు జారీ చేస్తుందా? .. 2లో

# అంతర్రాష్ట్ర నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు

## - ముఠాను గుర్తించి అరెస్ట్ చేసిన కామారెడ్డి పోలీసులు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా పోలీసులు భారీ అంతర్రాష్ట్ర నకిలీ నోట్ల ముఠాను బట్టబయలు చేశారు. రూ.500 నకిలీ నోట్ల కేసుగా ప్రారంభమైన ఈ దర్యాప్తు దేశవ్యాప్తంగా విస్తరించిన నకిలీ కరెన్సీ రాకెట్‌గా మారింది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటైన ఎనిమిది ప్రత్యేక బృందాలు పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రా లకు చెందిన 12 మంది సభ్యులతో కూడిన ముఠాను గుర్తించి, అందులో ఎనిమిది మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాయి. దర్యాప్తులో నకిలీ కరెన్సీ తయారీకి ఉపయోగించిన కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు, లామి నేటర్లు, ప్రత్యేక పేపర్లు, ఫాయిల్‌లు స్వాధీనపరచడమేకాకుండా, రూ. 3, 08,300 విలువైన దొంగ నోట్లు కూడా జప్తు చేశారు. ప్రధాన నిందితుడు బీహార్‌కు చెందిన ఇటనుల్ రషీద్, ఎం.ఎస్.సి కెమిస్ట్రీ విద్యార్థి కాగా, నకిలీ నోట్ల తయారీలో నిపుణుడని విచారణలో బయటపడింది. (మిగతా 2లో)






# అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

## - అర్బన్ ఎమ్మెల్యే ధన పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి కేరాఫ్ అడ్రస్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నా,ఎక్కడ కూడా అవినీతి తప్ప అభివృద్ధి పనులు చేయడంలో ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి నియోజకవర్గం అభివృద్ధి కోసం సీఎం దృష్టికి పలుసార్లు తీసుకోవచ్చామని అయినప్పటికీ తాము తీసుకువెళ్లిన పలు అంశాలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా రాష్ట్ర సర్కార్ బిజెపి ఎమ్మెల్యేలపై చవితి ప్రేమ చూపిస్తుందని (మిగతా 2లో)



# ఎన్నికల వాయిదా... బీసీ రిజర్వేషన్ల భవిష్యత్తు ఏంటి?

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పలు దశల్లో చర్యలు చేపట్టింది.మొదట అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందింది.ఆ బిల్లు గవర్నర్ వద్ద ఆగిపోవడంతో ఆర్డినెన్స్ రూపంలో మరోసారి ప్రయత్నం చేసింది. ఆర్డినెన్స్ కూడా గవర్నర్ వద్ద ఆగిపోవడంతో ప్రభుత్వం జీవో రూపంలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయించింది.ఆ జీవో ఆధారంగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి నామినేషన్లు మొదలయ్యాయి.అయితే, హైకోర్టు ఆ జీవోపై స్టే విధించడం ద్వారా మొత్తం ప్రక్రియ నిలిచిపోయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగనున్న భేటీ కీలకంగా భావిస్తున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వం రెండు మార్గాలపై చర్చించనున్నట్లు సమాచారం . హైకోర్టు స్టే పై సుప్రీంకోర్టుకు వెళ్లడం, గవర్నర్ వద్ద ఉన్న ఆర్డినెన్స్, రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లుల ఆమోదం కోసం రాజకీయంగా ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయడం...ఇక ఎన్నికలు వాయిదా పడితే స్థానిక సంస్థల నిధుల విడుదల, అభివృద్ధి పనుల అడ్డంకులు వంటి పరిపాలనా ఇబ్బందులు తప్పవు. కాబట్టి ఎలాగైనా ఎన్నికలు నిర్వహించాలన్న పట్టుదలతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నది కాంగ్రెస్ వర్గాల అభిప్రాయం.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ప్రభుత్వానికి సామాజిక న్యాయం అంశం మాత్రమే కాదు, రాజకీయంగా కూడా కీలకం. స్థానిక సంస్థల్లో బీసీ నాయకులకు అధిక అవకాశాలు ఇవ్వడం ద్వారా గ్రామ స్థాయిలో కాంగ్రెస్ బలపడే అవకాశం ఉంది. అయితే దీనికి చట్టపరమైన అడ్డంకులు ఎదురవడంతో ప్రభుత్వం కొంత ఇబ్బందిలో పడింది.గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల వాతావరణం ఉత్సాహంగా మొదలైపోయింది. అభ్యర్థుల ఎంపికలు, ప్రచార సిద్ధతలు కొనసాగుతుండగానే ఎన్నికల వాయిదా నిరాశ కలిగించింది. రాజకీయ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ౹ అందరూ “ఎప్పుడు ఎన్ని కలు జరుగుతాయో?” అన్న ఉత్కంఠలో ఉన్నా రు. రాజ్యాంగపరమైన అడ్డంకులు, న్యాయ పరమైన సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎన్ని కల నిర్వహణకు కట్టుబడి ఉందని స్పష్టమవుతోంది. కానీ ఏ మార్గం ఎంచుకుం టుందో సుప్రీంకోర్టు ద్వారానా, లేక కొత్త నోటిఫికేషన్ల ద్వారానా ౹ అదే ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చాంశంగా మారింది.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

## - అర్బన్ ఎమ్మెల్యే ధన పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇది అంతగా మంచిది కాదని అన్నారు. అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి పై రాష్ట్రశాఖ వివక్ష చూపితే ఇక సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.శుక్రవారం జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన నిధులు వేచ్చించాల్సిందిగా వినతి పత్రం అందించడం జరిగిందని,ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఒకవేళ నియోజకవర్గ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేదే లేదని రోడ్లపై వచ్చి నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు.తాను ఎమ్మెల్యేగా అయినప్పటి నుంచి చేశారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజల బతుకులు ఆగమయ్యాయని ఏ ఒక్కరి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా లేరని అన్నారు.ఒకప్పుడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అన్నపూర్ణ జిల్లాగా ప్రసిద్ధి చెందిన ఇందూరు జిల్లా ఇప్పుడు రైతులకు పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని అన్నారు.రైతులను పట్టించుకునే నాడుడే కరువయ్యారని మండిపడ్డారు ఇటీవల వరదల బీభత్సంతో పంటల నష్టంతో రైతులు తీవ్రంగా దెబ్బతింటే వారికి నష్టపరిహారం చెల్లించడంలో,ఎంత నష్టం జరిగిందో కూడా నివేదిక కూడా తయారు చేయలేని అసమర్థత ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ రైతు పక్ష పార్టీ కాదని, రైతుబక్ష పార్టీ అని అన్నారు. అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే అందించాలని సీఎంకు కోరినట్లు తెలిపారు.గత 12 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ ల హయాంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఒక్క నిరుపేదల ప్రజలకు కూడా అర్బన్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వని ప్రభుత్వాలు అని విమర్శించారు.ఇక ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద జిలాగా నిజామాబాద్ జిల్లాకు ఓ పేరు ఉందని,కానీ నిజామాబాద్ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుందని ప్రయాణికులకు అన్ని వసతులతో కూడిన ఒక విశాలమైన బస్టాండ్ నిర్మించాలని ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు.అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్ ఆర్ ఐ వ్యవస్థ,డాక్టర్ల కొరత లేకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు కావాల్సిన అన్ని రకాల వైద్య సదుపాయాలు అందే విధంగా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు.ఇక ఆర్ఓబి పనుల్లో కేంద్రం పూర్తిగా నిధులు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అప్పటి బి ఆర్ ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేయకుండా ఆర్ఓబి నిధులు విడుదల చేయకపోవడం వారి చేతకాని తనానికి నిదర్శనమని అన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మాస్టర్ శంకర్,న్యాలం రాజు, నిచ్చేంగ్ లతా కృష్ణ, పుట్ట వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో
# పీఎం ధన్-ధాన్య కృషి యోజనను ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించిన కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్‌లో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డితో పాటు డైరెక్టర్స్ రైతులు వీక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా దన్, ధాన్య, కృషి యోజనను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశ ప్రజలు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తూ భారతదేశంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం కోసం రైతుల ఆదాయం రెండు రెట్లు చేయడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ ధన ధాన్య కృషి యోజన గురించి వివరించినట్లు. ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి తెలిపారు వీడియో కాన్ఫరెన్స్ లో మోడీ ప్రసంగాన్ని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని జిల్లాలలో మొదటి దశలో ఈ స్కీంను ప్రారంభించారు.భారతదేశంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం కోసం రైతుల ఆదాయం రెండు రెట్లు చేయడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన పీఎం ధన ధాన్య కృషి యోజన దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని జిల్లాలలో మొదటి దశలో ఈ స్కీం ప్రవేశపెట్టినట్లు ఈ స్కీం కింద మొత్తం వ్యవసాయ రంగాన్ని మార్చడానికి అలాగే రైతుల ఉత్పాదకతను పెంచడానికి వారి జీవనోపాధిని సైతం మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద ప్రణాళికను రూపొందించిం దని అన్నారు. ఈ పథకం ప్రాథమిక లక్ష్యాల విషయానికి వచ్చినట్లయితే వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంతోపాటు పంటల దిగుబడిని వ్యవసాయంలో వస్తున్న మార్పుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట రామి రెడ్డి, మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్ తో పాటు తిమ్మారెడ్డి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సామెల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సుఖేందర్ రెడ్డి, నాగం శంకరయ్య, గంగారెడ్డి,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు

**- ముఠాను గుర్తించి అరెస్ట్ చేసిన కామారెడ్డి పోలీసులు**

**సూర్య కామారెడ్డి టౌన్**



ఈ ఆపరేషన్‌లో సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి, అలాగే సంతోష్, రాజు తదితర పోలీసులు కీలక పాత్ర పోషించారు.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ “ప్రజలు నకిలీ కరెన్సీ చలామణిపై అప్రమత్తంగా ఉండాలి. అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి” అని విజ్ఞప్తి చేశారు.ఏఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, నకిలీ నోట్లు ఏ విధంగా గుర్తించాలో ప్రజలకు దృశ్య-శ్రావణ రూపంలో అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. త్వరలో వ్యాపారులు, బ్యాంకు ఉద్యోగులు తదితరులకు కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

# కబ్జాలపై కొరడా...

**- రెండు రోజుల్లో తొలగించాలి ఏసిపి మస్తాన్ అలీ**

**సూర్య- నవీపేట్**




మండల కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే రహదారికి ఇరు వైపులా కబ్జాకు గురైన స్థలాన్ని గతంలో ప్రభుత్వ అధికారులు పరి శీలించి కబ్జాలను స్వచ్ఛందంగా తొలగించాలని కబ్జాదారులను ఆదేశించారు. లేనియెడల పంచాయతీ అధికారులతో కలిసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ, రహదారి అక్రమణదారులు స్పందించకపోవడంతో శనివారం రంగంలోకి దిగిన ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ కొరడా ఝులిపించారు. స్థానిక పోలీసులు, పంచాయితీ అధికారులతో కలిసి రహదారికి ఇరువైపుల కబ్జాలను దగ్గరుండి తొలగించారు. రెండు రోజులలో పూర్తిగా తొలగించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారి ఆక్రమణకు గురికావడంతో వాహనదారులు వాహనాలు నిల్పలేని దుస్థితి నెలకొని ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ఇంటర్ అమ్మాయి లారీ చక్రాల కింద పడి మృతి చెందింది. ఆగ్రహానికి గురైన స్థానికులు రహదారి అక్రమనపై గత కొంతకాలంగా అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో మండల కేంద్రానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. కొంత ఆలస్యమైనప్పటికీ స్పందించిన ప్రభుత్వ అధికారులు రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, అక్రమ కబ్జాలను తొలగించారు. రహదారికి ఇరువైపులా ఫుట్ పాత్ పైన అనధికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి మాటాడుతూ.చదువుల తల్లి సరస్వతి దేవి ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు ప్రయాణించే మండల కేంద్రంలో ప్రధాన రహదారి ఇరువైపుల కబ్జాకు గురికావడంతో పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని, వీటివల్ల ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు పోతున్నాయని అన్నారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండాలంటే కబ్జాలను స్వచ్ఛందంగా రెండు రోజులలో తొలగించాలని ఆదేశించారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, ఎలిమెంట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్సై తిరుపతి, ఏఎస్ఐ లు గఫర్, మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర నాయక్, కారోబార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం కేసు నమోదు

**సూర్య రెంజల్**



మహిళా అదృశ్యం అయిన కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే రెంజల్ మండల కేంద్రానికి చెందిన అంగపట్నం సావిత్రి 59 సంవత్సరాల అనే మహిళ గత నెల 16 వ తేదీన నాడు సాయంత్రం సమయంలో ఇంటి నుండి వెళ్లి, 11 తేదీ శనివారం 10 నెల వరకు తిరిగి రాకపోవడంతో, మహిళ భర్త అంగపట్నం గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవ్వండి

## - ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య నిజాంసాగర్**

స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సన్నద్ధం అవ్వాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శనివారం జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో ముందుకు వెళ్తుందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని, అన్ని విధాలుగా ఎన్నికలకు సిద్ధం అవ్వాలని కార్యకర్తలకు



పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ ప్రతీ ఒక్కరినీ కలుపుకొని వెళ్లాలని సూచించారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు.ప్రతిపక్షాల విమర్శలకు ఎప్పటికప్పుడు ధీటుగా బదులిస్తూ, ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, ఆ దిశగా వ్యూహాత్మకంగా పని చేయాలని క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు.జుక్కల్ నియోజకవర్గంలో 20 నెలల్లో సుమారు రూ. 9 కోట్ల విలువ చేసే ఎల్వోసీలు మంజూరు చేశామని,పేదల సంక్షేమం, ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి దుప్పట్ల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి తన పుట్టినరోజు సందర్భంగా శనివారం దుప్పట్లను, బెడ్ షీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో రాత్రి పగలు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి చలికాలం ప్రారంభమైన అందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తనవం తుగా దుప్పట్లను పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆస్పత్రి హెల్త్ అధికారి సతీష్ ఆస్పత్రిలో పనిచేసే సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేయడం పట్ల పురం రాజమౌళికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆస్పత్రి ఆయాలు, సిబ్బంది ఉన్నారు

# కట్టు కాలువకు మరమ్మత్తు పనులు ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో పెద్ద చెరువుకు నీరు వచ్చే కట్టు కాలువ ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిని వరద నీరు పంట పొలాలలోకి వెళ్లడంతో పెద్ద ఎత్తున పంటలు నష్టపోయిన విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించడంతో శనివారం కట్టు కాలువ మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గాండ్ల సిద్ధిరాములు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పుల్లూరి శివలింగం, ఇరిగేషన్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# నేలకొరిగిన వరి పంట

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని మొన్న కురిసిన భారీ వర్షానికి గాను కోతకు వచ్చిన వరి పంట నేలకొరుగుతుంది. మరో 15 రోజులు గడిస్తే కోతలు కోయాల్సిన సమయ ంలో అకాల వర్షాలు కురయడం వల్ల వరి పంట కాస్త నేలకొరుగు తుంది. ఇప్పటికే వర్షాల వల్ల మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని పంటలను అమ్ముకోలేక ప్రభుత్వం కొనలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ బాధ నుండి తేరుకునే లోపే చేతికి వస్తున్న వరి పంట కాస్త నేలకొరడంతో తీవ్ర మానసిక వేదనకు గురవు తున్నారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టాలను అందజేయాలని కోరుతున్నారు.

# ఇండ్ల మధ్య పొదలతో భయం భయం

## - దీనికి కారకులు ఎవరు ప్లాట్ యజమాని లేక
## - పట్టించుకోని మున్సిపల్ అధికారులా

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని ప్రధాన కాలనీలలో నివాస-గృహాల మధ్య పొదలతో కుక్కలకు, పందులకు పాములకు ,విష జీవాలకు నెలవుగా మారినటువంటి పొదలు , కాలి ప్లాట్లలో పెరిగిన పొదలతో పట్టణ వాసులకు చాలా భయాం దోళన కలుగుతుంది ఈ పొదలలో దొంగలు దాక్కోవడానికి కూడా ఆస్కారం లేకపోలేదు ?అదేవిధంగా అర్ధ రాత్రి అందులో నుండి ఏ పంది ఏ కుక్క ఏ దొంగ వచ్చునో, చుట్టుపక్క ల వారికి భయం వేస్తుంది , చిన్నపిల్లలను వాటి నుండి రక్షించాలని కాలనీ వాసుల ఆవేదన, అంతేకాకుండా వర్షాకా లంలో విపరీతంగా పెరిగినటువ ంటి ఈ పిచ్చి మొక్కలతో జనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి ,అందులో నుండి పాములు తేళ్లు రావడమే కాకుండా పందులకు కుక్కలకు స్థావరాలుగా ఏర్పడ్డాయి. కనీసం ప్లాట్ల యజమానులు పొదలను తీస్తారా లేదా మున్సిపల్ వాళ్ళు సమస్యను తీరుస్తారా ? అని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి పొదలు చుట్టుపక్కల ఉండడము అక్కడ తొలగించాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులను కోరారు.

# బీసీ రిజర్వేషన్ అడ్డుకోవడం అన్ని పార్టీల కుట్ర

## - బీసీ సంఘ నాయకులు

**సూర్య- బిక్కనూర్**



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ను అడ్డుకోవడంలో అన్ని పార్టీల పాత్ర ఉందని, బిసి సంఘ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే అగ్రకుల నాయకులు అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు.చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే హైకోర్టులో స్టే వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే పిటిషన్స్ విత్ డ్రా అయ్యేలా ప్రభుత్వం వ్యవహరించాలని మండిపడ్డారు. గతంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు బీసీలు వ్యతిరేకించలేదని, మరి ఇప్పుడు అగ్రకుల నాయకులు బీసీల 42 శాతం రిజర్వేషన్లను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గంగల రవీందర్,బత్తుల లక్ష్మీ నర్సింలు,బండి ఎల్లయ్య, గంగాధర్,గజ్జె వేణు పాల్గొన్నారు

# నిత్యవసర సరుకుల పంపిణీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ శ్యామ్ అనారోగ్యం తో మరణించడంతో ఆయన కుటుంబం పేదరికంతో బాధపడుతుంది అని తెలిసిన తోటి ఆర్టీసీ డ్రైవర్ అంతా కలిసి శ్యామ్ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగ శ్యామ్ కుటుంబీకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజారావు రమణయ్య విజయరావు తదితరులు ఉన్నారు.

# రదబాదితులకు అండగా నిలవడం అభిదనీయం

**సూర్య కామారెడ్డి ప్రతినిధి,**




జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నెస్లే ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించిన వరద బాధితులకు, సహాయార్థం వరద సహాయ పంపిణీ కార్యక్రమం ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్ జీవదాన్ వారి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కామారెడ్డి. సెక్రటరీ నాగరాణి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఇలా కలవడం చాలా బాధాకరం కామారెడ్డిలో ఇలా తీవ్రగంగా వరదలు రావడ ం మొదటిసారి ఇందులో వరద ధాటికి నష్టపోయిన వారికి నాయొక్క ప్రగడ సానుభూతి, ఇలాటి కష్టం ఎవరికి రాకూడదన్నారు. వరద ధాటికి నష్టపోయినవారికి నెస్లే ఇండియా లిమిటెడ్ వారు వరద సహాయార్థం, వరద సహాయ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందకరం. ఇది బాధితులకు కొంచెం ఉపశమనం కలిగిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసీన్ మహమ్మద్ నెస్లే ఇండియా సీనియర్ మేనేజర్ కార్పొరేట్ అఫైర్స్, పి.రవికుమార్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజు, తదితరులు ఉన్నారు.

# మహాలక్ష్మి దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**సూర్య రెంజల్**



మండలంలోని కళ్యాపూర్ లో మహాలక్ష్మి దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం గ్రామంలో విగ్రహమూర్తుల ను భాజా భజంత్రీల, వేద పండితుల మంత్రో చ్చరాణాల మధ్య ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయం వద్ద విగ్రహమూర్తులకు గణపతి గౌరీ పూజతో ప్రారంభం చేపట్టి పుష్ప, ధన్య, ఫల, జల దివాసాలలో విగ్రహాలకు పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం దంపతులతో యజ్ఞ హోమ కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం రోజున విగ్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాకులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

**సూర్య రెంజల్**



గోదావరి నది పరివాహక ప్రాంతంలోని పంటలు నష్టపోయిన రైతంగానికి ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రెంజల్ మండలం లోని తహసిల్దార్ కార్యాలయం చౌరస్తాలో రాస్తారోకోను చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి పంటలు భారీ ఎత్తున నీట మునిగిపోయి రైతులు నష్టపోయారని, రైతులకు ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం ఎకరానికి సుమారు 40000 రూపాయలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ మరియు వడ్ల కు బోనస్ కూడా వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఏకర్ పాషా, రాజు, మాజీ సొసైటీ చైర్మన్ ఇమ్రాన్ బేగ్, టిఆర్ఎస్ నాయకులు రఫిక్, కాశం సాయిలు, మౌలానా, తిరుపతి బుజ్జి, హైమద్, అసద్, రాజు, ఇబ్రహీం, ముఖిద్, నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు ఉన్నారు.

# అడుగంటిన వరద కాలువ

**సూర్య వేల్పూర్**



శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి వరద కాలువ ద్వారా ఎగువ ప్రాంతానికి నీటిని సరఫరా చేసే కాలువ పూర్తిగా అడుగంటి పోయింది. ఈ కాలువ వెంబడి వచ్చే నీటి ద్వారా చాలా గ్రామాలు తమ పంటలను పండించుకోవడానికి వరద కాలువకు ఏర్పాటు చేసిన తూముల ద్వారా చెరువుల నింపుకునే అవకాశం ఉండేది. వర్షాలు సమృద్ధిగా ఉన్నప్పటికిని కొన్ని గ్రామాలకు చెరువు లేకపోవడంతో నీటి పారుదలను కాలువ ద్వారానే పండించుకునేవారు. అయితే మోర్తాడ్ మండలం గాండ్లపేట గ్రామం వద్ద వరద కాలువకు గండిపడడంతో నీరు మొత్తం పెద్ద వాగుకు వెళ్ళిపోతుంది. దీనివల్ల వరద కాలువ లో నీరు పూర్తిగా అడుగంటి పోయింది. దీనివల్ల పోచంపల్లి పడగల్ తదితర గ్రామాల రైతులు నీటిపారుదలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని అంటున్నారు. త్వరితగతిన అధికారులు స్పందించి ధ్వంసమైన వరద కాలువ గండి సరిచేయాలని కోరుతున్నారు.

# తెలంగాణ జాగృతిలో భారీ ఎత్తున చేరుతాం

**కామారెడ్డి ప్రతినిధి,**

బజరంగ్ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ జేఏ సి ఆటో యూనియన్, నుంచి దాదాపు 300 మంది భారీ ఎత్తున తెలంగాణ జాగృతిలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత,జాగృతి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సంపత్ గౌడ్ సమక్షంలో అతి త్వరలో చేరబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మీడియా సమావేశం లో షేక్ అల్తాఫ్ సురేందర్ రావు మాట్లాడారు.అతి త్వరలో తెలంగాణ జాగృతి వ్యవస్థపాక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, సమక్షంలో జాగృతి లో చేరబోతున్నమని శనివారం ఆటో కార్మికులు



మీడియా సమావేశంలో తెలిపారు. ఎందుకంటే, మాకు, అధికార పార్టీ, ఆటో కార్మికులకు, సంవత్సరానికి 12,000 రూపాయలు చొప్పున, ఇస్తానని సీఎం కామారెడ్డి లో హామీ ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వం వచ్చి ఎన్ని రోజులైనా మా ఆటో కార్మికుల ఆదుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం, ఆటో కార్మికుల సమస్యల పైన దృష్టి సారించి మమ్మల్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. కామారెడ్డి ఆటో కార్మికుల డిక్లరేషన్ భాగంగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవిత సమక్షంలో భారీ ఎత్తున జాగృతి లో జానింగ్ కార్యక్రమం పెట్టుకుంటామని, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జాగృతి వ్యవస్థపాక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ని పిలుచుకుంటామని మీడియా ముఖంగా ఆటో కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, అల్తాఫ్, సురేందర్ రావు, సంజీవ్ చారి, రవి, స్వామి, లింగం, కిరణ్, చక్రధర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం

**సూర్య బోధన్**

గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యం లో శనివారం బోధన్ ఏసిపికి వినతిపత్రం అందజేశారు. తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం నిజామాబాదు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా లంబాడి, కోయ, గోండు ల మధ్య రిజర్వేషన్ కొరకు జరుగుతున్న వివాదంలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుల మైపతి అరుణ్ యావత్ లంబాడ జాతిని కించపరిచి లంబాడీల ఆత్మ గౌరవం మీద, లంబాడీల అస్తిత్వం మీద అనుచిత వ్యాఖ్యలతో దుర్భాష లాడిన మైపతి అరుణ్ కుమార్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే



భారత రాజ్యాంగం ప్రకారం మన హక్కులను వ్యక్తపర్చుకోవచ్చు, హక్కుల కోసం పోరాటం చేసే స్వాతంత్రం ఉన్నది. కానీ వేరే జాతిని వేరే కులాన్ని కించపరిచే విదంగా దూషించడం అదే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి ప్రజలను గొడవలకు ఉసి కోల్పవద్దని ఇది మరింతగా గొడవలకు కారణం అవుతుంది కావున అట్టి విషయాన్నీ పరిగణలోనికి తీసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లంబాడిలకు న్యాయం చేయాలనీ కోరారు. అన్నదమ్ముల కలిసి ఉన్న ఆదివాసి లంబాడీల మధ్య చిచ్చు పెట్టిన వారి వెనుక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకులను గుర్తించి వారిపైకూడా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాదవ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ పై తక్షణమే చట్టపరమైన చర్య తీసుకుని మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా అతన్ని శిక్షించాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుంద న్నారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోర్ర బన్నీ నాయక్, ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, బోధన్ పట్టణ బంజారా నాయకులు బాధావత్ శ్రీనివాస్ నాయక్, ప్రవీణ్ నాయక్ రమేష్ నాయక్ తదితర బంజారా నాయకులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన తిప్పాపూర్ వీడీసీ ఉపాధ్యక్షుడు

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ గ్రామాభి వృద్ధి కమి టీ ఉపాధ్యక్షుడు నాగరిగల్ల రాజు శనివా రం భారతీయ జనతా పార్టీలో చేరారు. జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సమక్షంలో ఆయన బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా



రాజు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని చూసి భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఉన్నారు.

## 18న జీడిమెట్లలో మెగా రక్తదాన శిబిరం

**సూర్య కామారెడ్డి టౌన్**

తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 18వ తేదీ ఉదయం10గంటలకు జీడిమెట్ల పోలీసు స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు కామారెడ్డి రక్తదాతల సమూహం వ్యవస్థాపకులు, ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ బాలు తెలిపారు. జీడిమెట్ల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ సహకారంతో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు బాలు తెలియజేశారు. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 15 రోజుల యూనిట్ రక్తం అవసరం అవుతోందని దాతలు పెద్ద ఎత్తున ప్రచారం చేసి శిబిరం విజయవంతం చేయాలని బాలు కోరారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తీసుకుంటాం

**సూర్య,భీమ్‌గల్**

రోడ్లపై వడ్లు, మొక్కజొన్నలు,సోయాలు ఆరబోస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సే కే.సందీప్ అన్నారు.రోడ్డుపై ధాన్యాలు ఆరబెట్టి రాళ్ళు కూడా రోడ్ పై అడ్డంగా పెడుతున్నారని దాని వల్ల రోడ్ పై ప్రయాణించే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని,ప్రమాదాల వల్ల



చనిపోతున్నారని అన్నారు. ఎవరైనా రోడ్ల మీద ధాన్యాలు ఆరబెట్టినచో చర్యలు చర్యలు తప్పవని అన్నారు.

## ఆశా వర్కర్స్ యూనియన్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి కామారెడ్డి జిల్లా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాల్గవ మహాసభలు జిల్లా



కేంద్రంలోని సిఐటియుజిల్లా కార్యాలయం నందు శనివారం రోజున జరిగినది. ఈ మహాసభలో నూతన కమిటీని ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను నాలుగు కోడ్ రూపంలో తీసుకువచ్చి దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల హక్కులను హరించి వేసిందని అన్నారు. మన హక్కులను కాపాడుకోవాలని సమస్యలను పరిష్కరించుకోవాలన్న పోరాటమే ఏకైక మార్గమని తెలిపారు నా సభలో ఎన్నికైన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే మూడు సంవత్సరాలు ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు జిల్లాలో అన్ని పోరాట కార్యక్రమాలకు రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. నూతన జిల్లా కమిటీ......యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సిఐటియు చంద్రశేఖర్ జిల్లా అధ్యక్షురాలుగా ఇందిర కార్యదర్శిగా రాజశ్రీ కోశాధికారిగా మమత ఉపాధ్యక్షులుగా మంజుల నాగమణి అనిత సహాయ కార్యదర్శులుగా విజయ లావణ్య పల్లవి వీరితోపాటు 35 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## వ్యక్తి అదృశ్యం... కేసు నమోదు...

**సూర్య బోధన్ రూరల్:**

బోధన్ మండలం భూలక్ష్మి క్యాంపు కు చెందిన లోకి రెడ్డి సాంబశివారెడ్డి హెూటల్ వ్యాపారం నిర్వహిస్తూ వ్యాపారంలో నష్టం రావడంతో అప్పుల భాదతో ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయాడని అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు బోధన్ రూరల్ ఎస్సై రూరల్ మచ్చేందర్ రెడ్డి తెలిపారు

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై దీప కుమార్ తెలిపారు.శనివారం పక్క సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి 3250/- రూపాయల నగదు,బైక్స్,మొబైల్స్,సీజ్ చేశామన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేకాట,జూదం ఆడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని పేకాటరాయుల్ల కు సూచించారు.

## ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**సూర్య బోధన్**

బోధన్ ఇందూర్ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వస్తువులను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వస్తువులు వాడుతున్నందున దేశంలోనే క్యాన్సర్ వ్యాధితో ప్రజలు బాధపడుతున్నారని అందువల్ల శనివారం విద్యార్థులతో ప్లాస్టిక్ వస్తువులు ఎంత ప్రమాదకరమైనవి ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించారు. స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్లో పనిచేసే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కుట్టుమిషన్లతో స్వయంగా వాళ్ల పాత చీరలతో చేతి సంచులు కుట్టి కిరాణా షాప్ యజమానులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇందూర్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కిషోర్ కుమార్, ప్రిన్సిపల్ రామారావు, స్వాతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చోరికి గురైన రెండు ఫోన్లు రికవరీ

**- బాధితులకు అప్పగించిన ఎస్ఐ జి.అనిల్ రెడ్డి**

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి మండల పరిధిలో ఇటీవల దొంగతనానికి గురైన రెండు మొబైల్ ఫోన్లను CEIR ద్వారా గుర్తించి, రికవరీ చేసి వాటిని బాధితులకు ఎస్ఐ జి.అనిల్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా యస్.ఐ మాట్లాడు



తూ.మొబైల్ ఫోన్లు చోరీకి గురైన బాధితులు సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)పోర్టల్ ద్వారా తమ ఫోన్లను ట్రాక్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని వివరించారు.చోరీ జరిగిన వెంటనే పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయడం ద్వారా దొంగతనమైన మొబైల్ ఫోన్‌లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించవచ్చని తెలిపారు. అలాగే చోరి గురైన ఫోన్ ల వివరాలను CEIR పోర్టల్ లో ఎంట్రీ చేసి రికవరీ లో చేదించడం లో సహాయపడిన,మహిళ పోలీస్ కానిస్టేబుల్ జి.వసుధను ఎస్ఐ జి.అనిల్ రెడ్డి అభినందించారు.

## మీకోసం మేము సంస్థ చేయూత

**సూర్య- నవీపేట్**

మండలంలోని నందిగాం గ్రామానికి చెందిన చాకలి గంగామణి అనారోగ్యం తో శనివారం మృతి చెందడం జరిగింది. గంగామణి నిరుపేద కుటుం బమని చెందిన మహిళ కావడంతో



గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న మీకోసం మేము సంస్థ వ్యవస్థాపకులు రెంజల్ మండలం దూపల్లి గ్రామానికి చెందిన రఘుపతి లక్ష్మణ్ గ్రామానికి చేరుకొని అంత్యక్రియల కోసం 8 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన గంగామణి అంత్యక్రియలకు 8 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మీకోసం మేము సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మణ్ ను నందిగాం గ్రామస్తులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంజల నాగభూషణం, చెట్టుకింద గంగాధర్, శివకుమార్, సాయిలు, సుమన్, అరుణ్ పాల్గొన్నారు.

## మండల జోనల్ వాలీబాల్, కబడ్డీ అంతర్ పాఠశాలల క్రీడాకారుల ఎంపిక

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి జోనల్ SGF అంతర్ పాఠశాలల జూనియర్ వాలీబాల్, సబ్ జూనియర్ కబడ్డి బాల బాలికల క్రీడాకారుల ఎంపికలను జిల్లా పరిషత్ పాఠశాల చౌట్పల్లి గ్రామంలో



నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ఎంపికలకు మండల విద్యాధికారి ఆంధ్రయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరిగే నిజామాబాద్ జిల్లాస్థాయి క్రీడ పోటీలకు కమ్మర్ పల్లి జోనల్ తరఫున ప్రాతినిథ్యం వహిస్తారు.ఈ ఎంపిక కార్యక్రమంలో మోర్తాడ్ కమ్మర్ పల్లి, ఎర్గట్ల మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు, నాగభూషణ్,నాగేష్ ,శ్యామ్, ప్రేమ్ ఆనంద్, రమేష్ గౌడ్ ,మాధురి ,జ్యోతి ,స్వప్న, బాలు సంజీవ్, పాల్గొని క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాస్ ,బంతిలాల్, నరేందర్ పాల్గొన్నారు.

## నేడు శ్రీసత్యసాయి 100 భజనలతోసాగర సంకీర్తన

**సూర్య కామారెడ్డి టౌన్**

శ్రీసత్యసాయి యువజన విభాగం ఆధ్వర్యంలో ఆదివారం కామారెడ్డి అయ్యప్పనగర్‌లోని సత్యసాయి మందిరంలో 100 భజనలతో భజనమాల కార్యక్రమం, సాగర సంకీర్తన నిర్వహించ నున్నట్టు సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. భజనమాల ఆదివారం ఉదయం 11గంటలకు ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగుతుందని, మధ్యాహ్నం భోజన ప్రసాదం ఉంటుందన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.